


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 12 జనవరి 2026 పేజీలు 8


# ఉద్యోగుల హక్కుల సాధనే ప్రధాన కర్తవ్యం



- త్వరలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు
- ఫిబ్రవరిలో రాష్ట్రస్థాయి నాయకత్వ ఎన్నికలు
- రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు
- గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం
- పి ఆర్ సి నియామకం, హెల్త్ కార్డు వినియోగ సమస్యలకు త్వరలో పరిష్కారం
- జాతీయ మహాసభలకు రాష్ట్రం నుంచి 55 మంది హాజరు
- ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎటువంటి రాజకీయ పార్టీతోనూ అనుబంధం లేకుండా గత ఏడున్నర దశాబ్దాలుగా సమైక్య, విభజిత రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏపీ ఎన్జీజీవో పనిచేస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీజీవో హోంలో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన గత 75 సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన అనేక కార్యక్రమాలను, త్వరలో జరగనున్న నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక అంశాలను సోదాహరణంగా వివరించారు. రాష్ట్ర కమిటీ మూడు సంవత్సరాల కాలపరిమితి ఈ నెలాఖరుకు

మిగతా 2లో



## వాడవాడలా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి

వివరాలు లోపలి పేజీల్లో...



## సూపర్ స్టార్ కృష్ణకు విజయవాడ అంటే ప్రత్యేక అనుబంధం

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు

అశ్వినీదత్ జయకృష్ణ కాంబోలో రాబోయే చిత్రం సూపర్ హిట్ కావాలని ఆకాంక్ష

**విజయవాడ మేజర్ న్యూస్ :** పద్మభూషణ్, సూపర్ స్టార్ కృష్ణకి విజయవాడ అంటే కేవలం అభిమానం మాత్రమే కాదని, ఆత్మీయ అనుబంధం వుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. హైదరాబాద్ పద్మాలయా స్టూడియోలో ఎప్పుడు కలిసినా "విజయవాడ ఎలా ఉంది?" అని ఆప్యాయంగా అడిగే వారని గుర్తు చేశారు.

మిగతా 2లో...

## బిజీబిజీగా జిల్లా పంచాయతీ అధికారిణి

### గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకరంగా ఉండేలా ముమ్మర ఏర్పాట్లు



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** పొరుగు ప్రాంతాల నుంచి వారి స్వగ్రామాలకు వచ్చే పౌరులకు ఇది తమ గ్రామమే నన్న విధంగా తీర్చిదిద్దాలనే ఆదేశాలతో ముందుకు సాగుతున్న పంచాయతీలు... సంక్రాంతి రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకరంగా ఉండే విధంగా ముమ్మర ఏర్పాట్లు. జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామన విస్తృతంగా పనులుపై దృష్టి సారించిన డిపిఓ జే అరుణ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి... పేడ దిబ్బలు,మట్టి దిబ్బలు తొలగించడంతోపాటు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పి ఆర్ కమిషనర్ కృష్ణ తేజ ఇచ్చిన సూచనలు సలహాలతో గ్రామాలలో సంక్రాంతి పండుగను ఆహ్లాదకర వాతావరణం కలిగించే విధంగా ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిని డాక్టర్ జె.అరుణ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయ తీలలో అమలయ్యే విధంగా చర్య లను చేపట్టారు. దానిలో భాగంగా గ్రామ పంచాయతీల్లో సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వారి స్వగ్రామాలకు వచ్చే ప్రజలకు ఇది తమ గ్రామమే నన్న విధంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో డిపిఓ ముందుకు సాగుతున్నారు. తదనుగుణంగా స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీల

2లో...

# ఉద్యోగుల హక్కుల సాధనే ప్రధాన కర్తవ్యం

(మొదటిపేజీ తరువాయి)

ముగియనుండటంతో రాష్ట్రస్థాయి ఎన్నికల పర్యవేక్షణకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి ఎన్నికలకు ముందు తాలూకా జిల్లా స్థాయి ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా రాష్ట్రంలోని 27 జిల్లాలు, విజయవాడ నగర శాఖ సమర్థవంతంగా నిర్వహించాయన్నారు. సంఘంలో సభ్యత్వాలు పెంచేందుకు జిల్లా తాలూకా కార్యవర్గాలు వారి వారి ప్రాంత పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించినప్పుడు ఆయా కార్యాలయాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు కూడా ఏపీ ఎన్జీజీవో సంఘంలో సభ్యత్వం పొందడం ఒక గౌరవంగా భావిస్తున్నామని పేర్కొనటం సంఘానికి ఉద్యోగులలో ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నూతన ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయ సంఘ ఉద్యోగులు సైతం ఏపీ ఎన్జీజీవోలో మమేకం అయ్యారన్నారు. గెజిటెడ్ అధికారులు కూడా తమ సంఘం సభ్యత్వాన్ని గౌరవంగా భావిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు పొందుతున్న ఎన్నో హక్కులను తమ సంఘమే సాధించిందన్నారు. రానున్న ఫిబ్రవరిలో రాష్ట్రస్థాయి కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. సంఘం ఏర్పాటు చేసి 75 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా వైభవంగా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు అతి త్వరలో నిర్వహిస్తున్నామని వివరించారు. సంఘం ఏర్పాటు అయిన కాలం నుంచి ఎంతోమంది అతిరథ మహారధులు ఈ సంఘానికి తమ విలువైన సేవలందించారని గుర్తు చేశారు. సంఘం తొలినాళ్ల నుంచి సర్వ స్వతంత్రంగా ఉద్యోగుల పక్షాన పోరాడిందన్నారు. సంఘం స్థాపించినప్పటి నుంచి వివిధ ప్రభుత్వాల నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. 14 సార్లు సమ్మె నోటీసులు ఇచ్చి... పరిష్కారం కోసం సమ్మెలు నిర్వహించిందన్నారు. ఒక దశలో 18 నెలల పాటు తమ సంఘాన్ని ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. ప్రభుత్వాలనుంచి ఎన్ని ఒత్తిడులు వచ్చినప్పటికీ ఉద్యోగుల పక్షాన పోరాటమే లక్ష్యంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక సంఘం దేశంలో తమదేనని పేర్కొన్నారు. తమ సంఘానికి సేవలు అందించిన ప్రతి ఒక్క నాయకుడిని ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్లాటినం జూబ్లీ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నామన్నారు. కేవలం ఉద్యోగుల సమస్యలే కాకుండా అనేక సామాజిక అంశాలలో ఏపీ ఎన్జీజీవో సంఘం క్రియాశీలకంగా పనిచేసిన విషయం రాష్ట్ర ప్రజలు ఎన్నోసార్లు గుర్తించారన్నారు. ముల్కీ నిబంధనలు, 610జీవో, సమైక్యాంధ్ర, వంటి అంశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనలు చేసి విభజిత రాష్ట్రానికి అవసరమైన ఎన్నో అంశాలను సాధించారన్నారు. ప్రకృతి విపత్తులు జరిగిన సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రజలకు ఆర్థిక, ఆర్థికేతర రూపంలో ఎంతో విలువైన సేవలు అందించారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పి.ఆర్.సి., హెల్త్ కార్డుల అంశంలో తమ సంఘం లేవనెత్తిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుందన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఉద్యోగుల సమస్యలపై కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. పండుగ సెలవుల తర్వాత హెల్త్ కార్డుల అంశం సంపూర్ణంగా పరిష్కారం అవుతుందన్నారు. హెల్త్ కార్డుల అంశం పరిష్కారమైతే 24 లక్షల మంది ప్రభుత్వ మాజీ ఉద్యోగులకు, కార్మికులకు, పెన్షనర్లకు, ఉపాధ్యాయులకు చాలావరకు ఆరోగ్యపరమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలలో కూడా 13 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఇతర సమస్యలను కూడా వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. ఆయా సమస్యలపై కూడా ప్రభుత్వం త్వరలో సమావేశం ఏర్పాటు చేయనుందన్నారు. 10 లక్షల మంది సభ్యులు ఉన్న సంఘాన్ని ఏకతాటిపై నిలిపేందుకు తాలూకా, జిల్లా యూనిట్ల నాయకులతో సహా రాష్ట్ర నాయకులు సైతం ప్రజాస్వామ్యయుతమైన విధానాలతో సంఘం గౌరవాన్ని




నిలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక విధానాలకు ఉద్యోగులు సంపూర్ణంగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని పాలకులు గుర్తించాలన్నారు. సమస్య ఏదైనా పరిష్కారం కోసం చర్చలకే ప్రాధాన్యమిస్తామన్నారు. ప్రభుత్వాలు మొండికేస్తే ఆందోళన కార్యక్రమాలకు ఏపీఎన్జీ జీవో సంఘం వెనకాడబోదన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నారు అనేదానితో సంబంధం లేకుండా ఉద్యోగులకు చట్టబద్ధంగా రావలసిన హక్కులను సాధించడమే అంతిమ లక్ష్యంగా తమ సంఘం ప్రస్థానం సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలపరిచేలా యువనాయకత్వం కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సహోద్యోగులు వి. దస్తగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు జగదీశ్వరరావు, కోశాధికారి ఎన్. భారతీయ ప్రసాద్, ఉమెన్స్ వింగ్ కన్వీనర్ పి. మాధవి, విశాఖ జిల్లా అధ్యక్షులు కె. ఈశ్వర రావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి పి. రమేష్, క్యాపిటల్ సిటీ అధ్యక్షులు సిహెచ్ నాగభూషణం, గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కెవి రాఘవులు, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు తదితరులతో సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజీబిజీగా జిల్లా పంచాయతీ అధికారిణి

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో గ్రామాలలో జరుగుతున్నపారిశుధ్యం నిర్వహణతో పాటు మట్టి దెబ్బలు పేడదెబ్బలు తొలగింపును ఆమె స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మురుగు కాల్వలో చెత్తాచెదారాలను తొలగింపుకు చర్యలు తీసుకున్నారు. దాని కోసం పక్షం రోజుల నుంచే పంచాయతీ కార్యదర్శులు ఆమె అప్రమత్తం చేసి అన్ని పంచాయతీలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డిపిఒ ఆదేశాల మేరకు గ్రామ మండల డివిజన్ స్థాయి కేడర్లలో అధికారులు ప్రతిరోజూ ఉదయాన్నే గ్రామాలను సందర్శించడం సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలిస్తున్నారు. అలసత్వం వహించే కార్యదర్శులను ఉపేక్షించేది లేదంటూ అరుణ స్పష్టం స్పష్టంచేయ డంతో, ఈ మేరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి అందరూ ఉ.7గం. లకే గ్రామాల బాట పట్టి సంపూర్ణ పారిశుధ్య నిర్వహణలో నిమగ్నమయ్యారు.

## సూపర్ స్టార్ కృష్ణకు విజయవాడ అంటే ప్రత్యేక అనుబంధం

(మొదటిపేజీ తరువాయి)



విజయవాడ అంటే సూపర్ స్టార్ కృష్ణ కి ఎంతో ప్రేమ, ప్రత్యేకమైన స్థానం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. లెనిన్ సెంటర్ లో ఆదివారం జరిగిన కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, నిర్మాత అశ్వనీదత్, హీరో జయకృష్ణ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కృష్ణ ఈనాడు సినిమా షూటింగ్ జరిగిన లెనిన్ సెంటర్లో పద్మభూషణ్, సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ జరగటం...ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో ఆనందంగా వుందన్నారు. పద్మాలయా సంస్థ అధినేత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కృష్ణ మనమడు ఘట్టమనేని జయకృష్ణల చేతుల మీదుగా 'ఈనాడు' సినిమాలోని రామరాజు పాత్ర వేషధారణ రూపంలో కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబంతో తమకు ఉన్న అనుబంధాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈనాడు సినిమాలోని రామరాజు పాత్ర అప్పటి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పుకు దోహదపడిందని పేర్కొన్నారు. ఆ చారిత్రాత్మక పాత్రను విగ్రహ రూపంలో ప్రతిష్ఠించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ బ్యానర్లో హీరోగా అరంగేట్రం చేస్తున్న జయకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జయకృష్ణ రూపం, వ్యక్తిత్వం మహేష్ బాబును తలపిస్తోందని ప్రశంసించారు. అశ్వినీదత్ జయకృష్ణ కాంబినేషన్లో రాబోయే చిత్రం సూపర్ హిట్ కావాలని ఆకాంక్షించారు. సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం విజయవాడ ప్రజలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## మరణించిన సచివాలయ ఉద్యోగి కుటుంబానికి సహఉద్యోగుల భరోసా



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 లోని 155వ వార్డు సచివాలయం లో వార్డు సంక్షేమ, విద్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కళ్లేపల్లి విశ్వనాథ్ ఆకస్మికంగా గుండెపోటుకు గురై డిసెంబర్ 27 వ తేదీ మరణించారు. ఈ సందర్భంగా విజయవాడ వార్డు కార్యదర్శులు ఏర్పాటుచేసిన సంతాప సభలో వార్డు సచివాలయ ఉద్యోగులందరు సమిష్టిగా మృతుని కుటుంబానికి అండగా నిలవాలని చేసుకున్న తీర్మాణం మేరకు విజయవాడ లో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ విజయవాడ నగర పాలక సంస్థ సెక్రెటేరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి వార్డు సచివాలయ ఉద్యోగి జీతంలోనుంచి కొంత నగదును సమీకరించి ఆ సమీకరించిన మొత్తానికి ఇంచార్జ్ కమీషనర్ డా. డి. చంద్ర శేఖర్ కూడా కొంత నగదును జమచేయగా మొత్తం రూ. 4,16,000/- జమకూడినది. ఈరోజు మృతుని కుటుంబసభ్యులు పెద్ద కర్మ తలపెట్టినందున విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ చేతుల మీదుగా రూ. 1,16,000/- చెక్ ను మృతుని భార్య హస్మత్ కు అందజేశారు. ఈ సందర్భంగా కళ్లేపల్లి విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలబడినందుకు వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులను నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ అభినందిస్తూ ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని మృతుని కుటుంబానికి సహఉద్యోగులు అండగా నిలబడటం ఐక్యతకు చిహ్నమని మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయడానికి కృషిచేస్తామని తెలియజేశారు. మిగిలిన మొత్తం రూ. 3,00,000/- లో కళ్లేపల్లి విశ్వనాథ్ ఇద్దరు కూతుర్లకు ఒక్కొక్కరి పేరున రూ. 1,50,000/- చొప్పున మూడులక్షల రూపాయలను వారిద్దరి భవిష్యత్ అవసరాలకోసం జాతీయ బ్యాంకు లో ఫిక్సడ్ డిపాజిట్ చేస్తామని విజయవాడ నగర పాలక సంస్థ సెక్రెటేరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ బాధ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ తో పాటు విజయవాడ నగర పాలక సంస్థ సెక్రెటేరియట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ బాధ్యులు డా. జైకర్ కొమ్ముకూరి, పుచ్చకాయల నాగ శ్రీకాంత్, కొప్పుల సాయి ఫణీంద్ర, మట్టాడ జగదీశ్ బాబు, బొడ్డపాటి గంటయ్య, ఇతర వార్డు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు జాతి సంస్కృతి ప్రతీక సంక్రాంతి పండుగ

**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకగా నిలుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పంటల పండుగగా, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పండుగగా సంక్రాంతికి విశిష్ట స్థానం ఉందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ 316డి డిస్ట్రిక్ట్ మహానగర్ ఆధ్వర్యంలో విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, చిలక జ్యోతిష్యం వంటివి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్,, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ పండుగ శోభను తిలకించారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పూర్తి ప్రోత్సాహాన్ని అందిస్తారని, ఇటీవల విజయవాడ ఉత్సవ్, 'అమరావతి ఆవకాయ్' కార్యక్రమం సాధించిన విజయమే నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధితో పాటు సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాంతంలో కళలు, సాహిత్యం ప్రోత్సహించే విధంగా టూరిజం పెంపొందించటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు ఇంకా జరగాలని ఆకాంక్షిస్తూ, టూరిజం అభివృద్ధి చెందితే మనీ సర్క్యులేషన్ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో త్వరలో ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, అదేవిధంగా కొండపల్లి, పున్నమి ఘాట్, కనకదుర్గమ్మ ఆలయం, వేదాద్రి వంటి ప్రాంతాలను కలిపి విజయవాడను ఒక ప్రముఖ టూరిజం సర్క్యూట్‌గా పర్యాటక శాఖ తీర్చిదిద్దాలని ఎంపీ ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ అంటేనే పంటలు ఇంటికి వచ్చే శుభసమయమని, లోకమంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ వక్కలగడ్డ భాస్కరరావు, ఆంజనేయులు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి-సంప్రదాయాలు ముందు తరాలకు తెలియచేప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ సి. హెచ్. ఆంజనేయులు, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ ఎన్.వి.ఎస్.ప్రసాద్, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ శ్రీనివాసరెడ్డి, మహనగర్ లయన్స్ క్లబ్ ఆర్గనైజర్ జవహర్ లాల్, పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ శాంతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి



**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలో వద్ద ఉన్న స్వతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగ కార్యదర్శి చౌడవరపు జగదీష్, జగ్గయ్యపేట పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై పోరాటానికి దిగిన విప్లవ వీరుడు రేనాటి వడ్డే ఓబన్న ని అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి తమ ప్రాణాల ను సైతం అర్పించిన తొలి స్వతంత్ర సమరయోధుల్లో వడ్డే ఓబన్న ఒకరని వారు తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకగా నిలి చి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన మహనీయుడని వారు కొనియాడారు. వడ్డే ఓబన్న సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలని అందరు ఆదర్శముగా తీసుకోవాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దివ్వల వెంకట రామారావు, జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్సిపి మాజీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గంగోలు వినోద్ కుమార్, జగ్గయ్యపేట ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు గోగుల వెంకయ్య, గడ్డిపర్తి రాజేష్, వడ్డెర సంఘం నాయకులు దేరంగుల తిరుపతిరావు, పీట్ల దేవరాజు, ఎలీషా రాజు పాల్గొని ఆయనకి ఘనంగా నివాళులు అర్పించారు.

## వడ్డే ఓబన్నకు ఘన నివాళులర్పించిన విఎంసి సిబ్బంది



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద వడ్డే ఓబన్నకు ఘన నివాళులర్పించారు. ఆదివారం ఉదయం అడిషనల్ కమిషనర్ జనరల్ ఎ. రవీంద్ర రావు, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న అన్నారు. జయంతి సందర్భంగా అటువంటి మహనీయులని గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఒ డాక్టర్ రజియా షబీన, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో...



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతిని ఇబ్రహీం పట్నం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మె ల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని అన్నారు. ఓబన్న వ్యూహరచనలలో శత్రువులపై మెరుపు దాడి చేయటం వారి రవాణా మార్గాలలో కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయటంలో అసాధా రణ ప్రతిభను ప్రదర్శించారన్నారు. అసాధారణమైన ధైర్య సాహసాలతో భీకర యుద్ధాలు చేసి ఆంగ్లేయుల ఆర్థిక మూలాలను దెబ్బతీశారన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారన్నారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఓబన్న త్యాగం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడు వడ్డే ఓబన్న

### ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం....జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడు వడ్డే ఓబన్న అని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో పోరాటయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ 1857లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మొదటిసారి సిపాయిల తిరుగుబాటు జరిగిందని అందరికీ తెలుసన్నారు. అయితే అంతకుమునుపే చరిత్ర గుర్తించని వారు ఎంతో మంది దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వారిలో వడ్డే ఓబన్న ఒకరన్నారు. ఇదంతా ఎవరితప్పదము కాదని పరిస్థితుల ప్రభావంతో అలా జరిగిందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంలో వడ్డే ఓవన్న గ్రామ రక్షకునిగా ఉద్యోగం చేస్తూ ఆ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని సహించలేక పోరాటానికి దిగారన్నారు. రైతులకు విధించిన పన్నులకు వ్యతిరేకంగా ప్రజలందరినీ సంఘటితపరిచి,ఉత్సాహపరిచి బ్రిటిష్ వారినీ ఎదుర్కోవడానికి ముందుకు తీసుకెళ్లడం గొప్ప విషయం అన్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు బ్రిటిష్ వారి వద్ద ఎన్నో రకరకాల ఆయుధాలు ఉండేవని అటువంటి వారితో పోరాటం చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. 1846లో కోయిలకుంటలో ఒక ఆంధ్రా రాబిన్ హుడ్ లాగా తహసిల్దార్ కార్యాలయము, ఖజానా కార్యాలయాన్ని ముట్టడించి ఆ నిధులను అవసరం ఉన్న పేదవారికి పంచి పెట్టారన్నారు. ఆయన జీవితం గురించి రాసిన ఒక పుస్తకం కర్నూల్లో ఉన్నట్టు తెలిసిందని దాని ప్రతిని ఒకదానిని తెప్పించి ఇక్కడి గ్రంధాలయంలో పెడదామని ఆయన గురించి ఎక్కువమంది తెలుసుకునే వీలు కల్పిస్తామన్నారు. ఇలాంటి మహనీయులను సంవత్సరంలో ఒకసారి తలుచుకొని ఆ తర్వాత ఆ తర్వాత మర్చిపోవడం సరైనది కాదన్నారు. ప్రతి ఒక్క నాయకుడిలో నేర్చుకోవలసిన విలువైన అంశాలు చాలా ఉంటాయన్నారు. మనందరము జీవితాలకు ముఖ్యమైన అంశాలను గుర్తించుకుంటే అవి మన జీవితంలో పాటిస్తే మనము కూడా బాగుపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సాధికారత అధికారి జి. రమేష్, డి టి డబ్ల్యూ ఫణి ధూర్జటి, కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జిల్లా రైతు నాయకులు గోపు సత్యనారాయణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, వివిధ బీసీ సంఘాల నాయకులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నం బలరాముల పేటలో ..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతిని మచిలీపట్నం బలరాముల పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న కీర్తిని కొనియాడారు. మొదటిగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ బండి రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోపీచంద్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణికుమార్, మచిలీపట్నం టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, మాజీ కౌన్సిలర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, బండారు నాని, వేముల దుర్గారావు,బత్తుల దుర్గాప్రసాద్, వేముల రాజేష్, శివరాత్రి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఘన నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** ఒడ్డే ఓబన్నా 219వ జయంతి పురస్కరించుకొని మండలంలో చిల్లకల్లు గ్రామంలో స్థానిక నాయకులు, వడ్డెర సంఘం నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్ల దొరలను ఎదిరించిన పరాక్రమవంతుడు, గొప్ప యోధుడు మన రేనాటి వీరుడు, మొదటి తరం భారత స్వాతంత్ర సమరయోధుడు, తెలుగుజాతి గర్వించదగ్గ మన తెలుగు తేజం వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఇదే ఘన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు ఊపిరిపోసిన యోధుడు వడ్డే ఓబన్న



**మైలవరం, మేజర్ న్యూస్ :** బ్రిటీషు తెల్లదొరలను సమర్ధవంతంగా ఎదుర్కొని, ఉద్యమాలకు ఊపిరి పోసిన మహోన్నత యోధుడు వడ్డే ఓబన్న అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలో వడ్డే ఓబన్న జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ వడ్డే ఓబన్న అంటూ నినదించారు. కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పరాక్రమశాలి ఓబన్న పోరాటాలను గుర్తిస్తూ ఆయన జయంతిని 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. భారత దేశ చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్యమైన ఘట్టం సిపాయిల తిరుగుబాటు. ఈ తిరుగు బాటు కంటే ఒక దశాబ్ద కాలం ముందుగా 1846లో తెలుగు గడ్డపై ఓ మహత్తర ఉద్యమం పురుడు పోసుకుంది. ఈ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను చూసి బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన మొదటి తరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు. చిన్నతనం నుండే సాహసోపేతమైన విద్యలో ఓబన్న నిష్ణాతులన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మిత్రుడు, సర్వసైన్యాధ్యక్షుడు ఓబన్న సైన్యం నల్లమడ అడవులు కేంద్రంగా బ్రిటిష్ బలగాలను ముప్పు తిప్పలు పెట్టి శత్రువులకు తన నీడ కూడా దొరకకుండా మెరుపు దాడులు నిర్వహించి భారత ప్రజల నుండి పన్ను వసూలు చేసే హక్కు లేదని బ్రిటిష్ సైన్యంపై తిరగబడిందన్నారు. ఎన్నో పోరాటాలు చేసిన ఓబన్న దేశం కోసం ప్రాణాలర్పించారని అన్నారు. ఓబన్న మరణం మాత్రం భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిందన్నారు. ఓబన్న ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చిరస్మరణీయుడు



**విజయవాడ మేజర్ న్యూస్ :** తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చిరస్మరణీయుడు. బ్రిటీషు వారిపై ఓబన్న జరిపిన పోరాట పటిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం విజయవాడ నగర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వడ్డె ఓబన్న చిత్ర పటానికి ఎంపీ కేశినేని శివనాథ్,వడ్డెర సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్వసైనాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న బ్రిటీషర్లకు కంటికి కనుకు లేకుండా చేసిన మహోన్నత యోధుడు అంటూ కొనియాడారు. వచ్చే ఏడాది ఎన్టీఆర్ జిల్లాలో భారీ స్థాయిలో వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. టిడిపి బిసిల పక్షపాతి పార్టీ అని...బిసిలకు తెలుగుదేశం పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు వడ్డెరుల సంక్షేమానికి ఎన్నో విధాలుగా అండగా వున్నారని, వారి ఆర్థికాభివృద్ధి కోసం మైనింగ్ లో 15 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజయవాడ నగర వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లేపు శ్రీరామ్ మాట్లాడుతూ వడ్డె ఓబన్న జయంతోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపిస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో చాలా ఇబ్బందులు పడ్డామని...ఎన్డీయే కూటమి రావటంతో తమకు స్వర్ణయుగం వచ్చిందని తెలిపారు. తాము ఎప్పుడు తెలుగు దేశం పార్టీ అభ్యున్నతి కోసమే కష్టపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షుడు సూర కనకరావు, ఎన్టీఆర్ జిల్లా వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి దేవళ్ల శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, మాదిగాని గురునాథం, పీతా బుజ్జి, 51వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు, విజయవాడ నగర వడ్డెర సంఘం కార్యనిర్వహక కార్యదర్శి కుంచం ప్రసాద్, విజయవాడ నగర వడ్డెర సంఘం మహిళ కన్వీనర్ వేముల దుర్గా, వడ్డెర సంఘం నాయకులు యు.శ్రీనివాసరావు, బత్తుల దుర్గారావు, కమిటీ సభ్యులు వల్లేపు వెంకటేశ్వరరావు, కుంచం బాలకృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కాగిత శంకుస్థాపన



**పెడన, మేజర్ న్యూస్ :** మండలంలో రూ.1.82 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ లు, అంగన్వాడి స్కూల్ బిల్డింగ్స్ మరమ్మతులు, స్కూల్స్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపనలు చేశామని దీంతో కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలో చెన్నూరు ఉరిమి నందమూరి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను మరింత చెరువ చేసేందుకే విలేజ్ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు కొంకేపూడి గ్రామంలో రూ.36 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తూ విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు చెన్నూరు గ్రామంలో 13.00 లక్షల స్కూల్స్ కాంపౌండ్ వాల్, 36.00 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు ఊరిమి గ్రామంలో 36.00 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు నందమూరు గ్రామంలో 12.00 లక్షల స్కూల్స్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేసామన్నారు. మండలంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని త్వరలో మిగిలిన క్లినిక్ ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామాల్లో ఈ క్లినిక్ ల ఏర్పాటు ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సహకరించడం శుభపరిణామం అని చెబుతూ స్థలదాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ వికృతి శ్రీనివాస్ (కొరియర్ శీను )టిడిపి మండల అధ్యక్షులు శలపాటి ప్రసాదు ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాదు జడ్పిటిసి అర్జా నగేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శన





**విజయవాడ మేజర్ న్యూస్ :** పున్నమిఘాట్‌లో ఏర్పాటు చేసిన అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శనను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నగర ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు అయోధ్య రామ మందిరం నమూనా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ రామ మందిరాన్ని దర్శించి శ్రీరాముని దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. నగరంలోని పున్నమి ఘాట్ వద్ద బబ్బూరి గ్రౌండ్స్ లో ఆదివారం నుంచి కే ఎస్ ఫన్ ఫెయిర్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శన ప్రారంభమైంది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ డూండీ రాకేష్,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనలను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం శ్రీరామ చంద్రుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అయోధ్య రామ మందిరంకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. దేశంలోనే అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు రామమందిరాన్ని వీక్షించేందుకు తరలి వెళ్తున్నారని చెప్పారు.అయితే ఆ నమూనాను విజయవాడ నగర ప్రజల కోసం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అయోధ్య రామ మందిరం నమూనా అద్భుతంగా ఉందని విజయవాడ నగర ప్రజలు కచ్చితంగా ఈ ప్రదర్శనను తిలకించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను విజయవాడ నగర ప్రజలు అయోధ్య రామ మందిరం వద్ద సంతోషంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు కార్తికేయ శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ నగర ప్రజల కోసం అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయోధ్య రామ మందిరం నమూనాతో పాటు టైటానిక్ షిప్ నమూనా, లండన్ బ్రిడ్జి నమూనా కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓకే టిక్కెట్టుపై మూడు నమూనాలను ప్రజలు తిలకించవచ్చని వారు అన్నారు. ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా జెయింట్ వీల్,టోరా టోరా, కొలంబస్, వివిధ రకాల ఆట పరికరాల స్టాల్స్ కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మహిళా మణుల కోసం కలంకారి చేనేత ఉత్పత్తుల స్టాల్స్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సంక్రాంతి పండుగను విజయవాడ నగర ప్రజలు తమ ఎగ్జిబిషన్ ప్రాంగణంలో సంతోషంగా జరుపుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు అడపా ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, వి వి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం..

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జనవరి 11, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఉద్యమ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. వడ్డే ఓబన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు ఓబన్న చేసిన త్యాగం, దేశభక్తి, ధైర్యం జన హృదయాలలో నిలిచిందన్నారు. ఓబన్న ముఖ్యంగా రైతుల హక్కులను రక్షించడానికి, వారి న్యాయం కోసం పోరాడటానికి విశేష కృషి చేశారన్నారు. ఓబన్న త్యాగం చిరస్మరనీయమని.. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, అధికారులు, వడ్డెర సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఓబన్న త్యాగాన్ని స్మరించుకున్నారు.

## జి.కొండూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో...



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండల కేంద్రము లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసి, కేక్, మిఠాయిలు పంచిపెట్టారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు, తొలి తరం స్వాతంత్ర్య సమరయోధులు, అణగారిన కులాలు మేల్కొలుపు వడ్డే ఓబన్న ని కొనియాడారు, ఆయన జయంతి రాష్ట్ర పండుగగా జరుపుకోవడం విశేషమన్నారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు (నాని), మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య), మండల సీనియర్ నాయకులు లంక రామకృష్ణ, పటాపంచల నరసింహారావు, కందుల విశ్వకుమార్, బురుసు శివ, ఉమ్మడి వెంకటస్వామి, రేపాని శ్రీనివాసరావు, బుడుగు రమేష్, చందా చిన నాగయ్య, యిర్ల, పజ్జూరు శ్రీనివాసరావు, బాదినేని సీతారామరాజు, బేతపూడి చిన్న నరసయ్య పజ్జూరు రామారావు, చందా సుబ్బయ్య, చందా వెంకటేశ్వరరావు, దుర్గా జగదీష్ నక్కనబోయిన, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాడు రెండోసారి విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పర్వతనేని అభినందించిన జంపాల



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ని తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మరొకసారి ఎన్నికైన పర్వతనేని సాంబశివరావు, నూతనంగా ఎన్నికైన రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి వి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఇరువురిని సీతారామయ్య అభినందనలు తెలియజేసి దుశాలువాతో సత్కరించి యూనియన్ డెవలప్మెంట్ నిబద్దతో చేసుకోమని, కార్మికులకు మీకు నా నుండి, పార్టీ నుండి ఎప్పుడు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా వెంటనే అందిస్తాను అని చెప్పడం జరిగింది.

# పల్లెపండుగ 2.0 కింద రూ.6కోట్లు మంజూరు



మైలవరం, మేజర్ న్యూస్ : పల్లెపండుగ 2.0 కార్యక్రమం కింద మైలవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇందులో ఇబ్రహీంపట్నం మండలానికి రూ.70 లక్షలు, జి.కొండూరు మండలానికి రూ.70 లక్షలు, మైలవరం మండలానికి రూ.1.50 కోట్లు, విజయవాడ రూరల్ మండలానికి రూ.1.85 కోట్లు, రెడ్డిగూడెం మండలానికి రూ.1.20 కోట్లు కేటాయించినట్లు వివరించారు. మైలవరం పట్టణంలో రూ.1కోటి ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మైలవరంలో సీసీ రహదారుల నిర్మాణానికి, రూ.72 లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో రెండు ఆరోగ్య భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం దేవుని చెరువులో నూరుశాతం సిమెంట్ రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వ పాలన ఉందన్నారు. మైలవరం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ మైలవరం కార్యక్రమంలో భాగంగా పల్లె వాతావరణం, సంక్రాంతి పండుగ శోభ ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, జనవరి 11, మేజర్ న్యూస్ :** మంగొల్లుగండ్రాయి గ్రామాల మధ్యగా ప్రవహిస్తూ వత్సవాయి మండలం మంగొల్లు, దేచుపాలెం గ్రామాలు, అలాగే జగ్గయ్యపేట మండలం గండ్రాయి, షేర్ మహమ్మద్ పేట గ్రామాలకు సాగునీరు అందించే డీసీ కెనాల్4 పరిధిలోని రవికంపాడు మేజర్ కాలువ పూడికతీత పనులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ కొబ్బరికాయ కొట్టి జెసిబి యంత్రం ద్వారా పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా సాగునీటి ప్రవాహం సవ్యంగా జరిగి రైతులకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని, రైతులకు నీటి కొరత లేకుండా అన్ని అవసరమైన పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, కనపర్తి పాపారావు, బొల్లం పురుషోత్తం, నీటి సంఘం నెంబర్ కాకనబోయిన లింగారావు, సింగాల నరసింహారావు, డిఈ,జెఈ, నీటి సంఘం టి.సి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## దివిసీమ ప్రగతి ప్రదాత ఎంవీ కృష్ణారావు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** దివిసీమ ప్రగతి ప్రదాత ఎంవీ కృష్ణారావు అని నంగేగడ్డ జనసేన పార్టీ నాయకులు సనకా ఆదిశేషు అన్నారు. తెలుగు జాతి రత్నం, దివిసీమ పునర్నిర్మాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక వంతెన సెంటరులోని ఎంవీ కృష్ణారావు విగ్రహానికి నంగేగడ్డ జనసేన పార్టీ నాయకులు సనకా ఆదిశేషు, కోసూరు నాగేంద్రం, సనకా మారుతి, సనకా నాగ బసవయ్య, యుగంధర్, నాగరాజు, రవితేజ, మిరియాల వేణు, అందే కిరణ్, కోసూరు నాగేశ్వరరావు, మిరియాల రుమావతి, కోసూరు ఆనంద్, విస్సంశెట్టి ప్రసాద్, సనకా చైతన్య, బావిరెడ్డి శేషారావు, బండ్రెడ్డి లక్ష్మణ, సనకా శ్రీనివాసరావు, కోసూరు పద్మజ, వనజ, మిరియాల వెంకటశివ నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ అవనిగడ్డ, మోపిదేవి మండలాల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

## చల్లపల్లిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా చల్లపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. జనసేన చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి మిరియాల జితేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, జనసేన నేతలు చోడగం విమల్ కృష్ణ, అడపా రాంబాబు, లంకె యుగంధర్, ప్రెస్ పూర్ణ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు కైతేపల్లి దాస్, వేములపల్లి వెంకట రమణ, ఎం.ప్రశాంత్, పోతు రాజు పెద్దఎత్తున పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని వెంకట్రామ్ ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఉత్సాహంగా తొలిరోజు పోటీలు ప్రారంభమయ్యాయి. షటిల్స్ డబుల్స్ పోటీల్లో యువకులు పోటాపోటీగా ఆడారు.

# చల్లపల్లిని సందర్శించిన ప్రముఖులు




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లిని సందర్శించటం మధుర జ్ఞాపకమని మెమరబుల్ టూర్ టీమ్ ప్రముఖులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రమ ఎకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి చల్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. శనివారం సాయంత్రానికి చల్లపల్లి చేరుకున్న వారు ఆదివారం వేకువజామున ఎముకులు కొరికే చలిలో స్వచ్ఛ చల్లపల్లి 3710 వ రోజు స్వచ్ఛ సేవలో పాల్గొని కార్యకర్తలతో కలిసి సేవలందించారు. ప్రతి నిత్యం తెల్లవారుజామున నాలుగున్నర గంటల నుంచీ ఆరున్నర వరకు స్వచ్ఛ కార్యకర్తలు చేస్తున్న శ్రమను కళ్లారా చూశారు. వైద్యదంపతులు డిఆర్కే ప్రసాద్ డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో నిస్వార్థ సేవలందిస్తున్న కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో పేరుప్రఖ్యాతులు గడించి గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛత కోసం 11 సంవత్సరాలుగా స్వచ్ఛ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న డిఆర్కె దంపతులు స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. స్వచ్ఛ కార్యక్రమాలు, మన కోసం మనం ట్రస్ట్ సహకారంతో అభివృద్ధి చెందిన, సుందరీకరించిన ప్రదేశాలను పరిశీలించారు. పద్మావతి హాస్పటల్ బాజరులోని గురవాభిరామం, గార్డెన్, సెల్ఫీ పాయింట్, తరిగోపుల ప్రాంగణం, స్వచ్ఛ చల్లపల్లి గ్లోసైన్ బోర్డు వద్ద ఇలా పలు ప్రదేశాలను చూసి ఫొటోలు దిగారు. చల్లపల్లిని చూసి తాము ఎంతో స్ఫూర్తిని పొందామనీ, చల్లపల్లి గ్రామ సందర్శన తమ మనసుల్లో పదిలమైన జ్ఞాపకంగా మిగిలిపోతుందని వారు సంతోషం వెలిబుచ్చారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వెలగా శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసిం హారావు, రచయిత్రి వడ్లమూడి పద్మ, హైదరాబాద్ ప్రగతీనగర్ పీపుల్స్ నెస్ట్ ఇన్చార్జి సిహెచ్.కృ ష్ణారావు, కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు సిహెచ్.వరప్రసాద్ తదితర ప్రముకులు చల్లపల్లిని సందర్శించిన వారిలో ఉన్నారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు, ప్రాతూరి శాస్త్రి, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, ట్రస్ట్ డైరెక్టర్ నల్లూరి రామారావు, స్వచ్ఛ కార్యకర్తలు మెమరబుల్ టూర్ బృందానికి స్వచ్ఛ చల్లపల్లి విశేషాలు తెలియచేశారు. హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ తదితర పట్టణాలకు చెందిన 30మంది ఈ సందర్శనలో పాల్గొన్నారు.

## మండాది వారి నూతన వస్త్ర బహుకరణ వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్:** జి కొండూరు గ్రామంలో మండాది కోటేశ్వరరావు నాగేంద్రమ్మ మనవడు మనవరాలు నూతన వస్త్రబహుకరణ వేడుకలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఆదివారం జి కొండూరు మండలంలో జరిగిన నూతన వస్త్ర బహువరణ వేడుకలో పాల్గొని చిరంజీవిలు,యజ్ఞశ్రీ పార్థసాయి లకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో అక్కల గాంధీ రామ్మోహన్ రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి జంపాల సీతారామయ్య జిల్లా పార్టీ కార్యదర్శి,పజ్జురు వెంకయ్య మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు, ఐ టి డి పి నియోజవర్గం ఇన్చార్జి దుర్గా జగదీష్ మాజీ మార్కెట్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు తెలుగుదేశం పార్టీ నాయకులు లంక రామకృష్ణ బడుగు రమేష్ బుసు కోటేశ్వరరావు బేతపూడి చిన్న నరసయ్య స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్రాంతి సందడి...



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది మండల పరిధిలోని పలు గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు యువకులకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని తుంగలవారిపాలెం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ భోగి రెడ్డి బుజ్జిబాబు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించగా 70 మంది మహిళలు పోటీలో పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన మహిళలకు స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ బహుమతులను అందజేశారు.

## రేపటినుండి వేకనూరులో కబడ్డీ పోటీలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నియోజకవర్గస్థాయి ఓపెన్ పురుషుల కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు విశ్వనాధుని వాసుదేవ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగనాడు యువత కోడిపందాలు పేకాటలవైపు మరలకుండా సాంప్రదాయ క్రీడల్లో పాల్గొనేందుకు వీలుగా భారీ బహుమతులతో క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.విశ్వనాథుని శ్రీనివాసులు మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ డోనర్స్ ఆధ్వర్యంలో హై స్కూల్ క్రీడామైదానంలో జరిగే ఈ పోటీలు 13, 14 తేదీలలో సాయంత్రం నాలుగు గంటల నుంచి మొదలవుతాయని వివరించారు. 14వ తేదీ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలియచేశారు.

## గ్రామాలలో విస్తృతంగా స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు గత నెల 24వ తేదీ నుండి ఈనెల 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా ప్రతి గ్రామంలో మొదటిగా గ్రామం పేరు చూపిస్తూ స్వచ్ఛ బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామాలలోని రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, వ్యర్థాలను తొలగించి పూర్తిస్థాయిలో శానిటైజేషన్ నిర్వహించారు. మండల కేంద్రమైన అవనిగడ్డలో పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన దుమ్మును తొలగించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటితో శుభ్రం చేశారు. రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలను జెసిబి ల ద్వారా తొలగించి గ్రామాలలో స్వచ్ఛ కృష్ణ స్వచ్ఛ విలేజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. పులిగడ్డ పంచాయతీ కార్యదర్శి అనిత మోదుమూడి పంచాయతీ కార్యదర్శి కడవకొల్లు నవీన్ లతోపాటు మిగిలిన గ్రామాల కార్యదర్శిలు ఆయా గ్రామాలను స్వచ్ఛందంగా తీర్చిదిద్దారు. పులిగడ్డలో రహదారికి ఇరువైపులా చెత్తను తొలగించి ఇనుప మెస్సు ను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మరియాదేవి, డిప్యూటీ ఎంపీడీవో లు గత 15 రోజులుగా నిరంతరం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రీ కే రన్

**త్రీ కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ**






**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కబాడి, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, చెస్ పోటీలు ఇత్యాది పోటీలు స్థానిక నోబుల్ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించి యువతలోని నైపుణ్యాలను వెలికి తీశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అదే స్ఫూర్తితో ఆదివారం ఉదయం 8 గంటలకు నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు త్రీ కే రన్ ను నిర్వహించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జెండా ఊపి త్రీ కే రన్ ను ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో లక్కీ డ్రా విజేతలకు ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. వీర్నాల ఫౌండేషన్ గత రెండు రోజులుగా చేపట్టిన కార్యక్రమాలు యువతలోని నైపుణ్యాలను వెలికి తీస్తాయని, ఈ కార్యక్రమాలు నూతన స్ఫూర్తిని అందిస్తాయని హాజరైన అతిథులు, అధికారులు, అభినందించారు.

జడ్పీ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు సాగిన 3 కె రన్ లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా గత రెండు రోజులుగా వివిధ రకాల పోటీలు నిర్వహించిన వీర్నాల ఫౌండేషన్ నగరంలో క్రీడాస్ఫూర్తిని నింపింది. ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమాలను హాజరైన ముఖ్య అతిథులు, అధికారులు, పుర ప్రముఖులు అభినందించారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలలో భాగంగా ఇబ్రహీంపట్నంలో వాలీబాల్ పోటీలను, పొట్టేళ్ల పోటీలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం సాయంత్రం ప్రారంభించారు. టీడీపీ సీనియర్ నాయకులు రావి ఫణి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ప్రతి ఏడాది సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున పోటీలను నిర్వహిస్తున్న రావి ఫణిని ప్రత్యేకంగా అభినందించారు. సంక్రాంతి నేపథ్యంలో అందరూ ఇటువంటి క్రీడలను ప్రోత్సాహించాలని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న సంక్రాంతి సంబరాలు, క్రీడలతో సాంప్రదాయ వేడుకలు

**జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి, ఝాన్సీ లక్ష్మి**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వపరంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ లో గల ఇండోర్ స్టేడియం వద్ద క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీ లక్ష్మి తెలిపి, ఆదివారం క్రీడా పోటీలకు సంబంధించిన వివరాలను తెలిపే కరపత్రాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి.వి.ఫణికుమార్, స్పోర్ట్స్ అథారిటీ జిల్లా అధికారి, ఝాన్సీ లక్ష్మి తదితరులు కరపత్రాలను ఆవిష్కరించి, పోటీల్లో పాల్గొనేవారు 6305747448 నెంబర్‌కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ క్రీడలు అంటే శారీరక సామర్థ్యం, నైపుణ్యం, వ్యాయామంతో కూడిన పోటీ లేదా శారీరక శ్రమల సమూహం అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యానికి కూడా అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రీడలతో సాంప్రదాయ వేడుకలు నిర్వహించాలి అనే మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చక్కటి ఆలోచన చేసి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఇండోర్ స్టేడియంలో తాడు ఆట, కర్ర సాము,తొక్కుడు బిళ్ళ, ఏడు పెంకుల ఆట, తాడు లాగుట, గాలిపటాల పోటీలు, రింగా ట ఇలా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రభుత్వపరంగా సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని, పోటీల్లో పాల్గొనేవారు ఇండోర్ స్టేడియంలో గాని, లేదా సెల్ నెంబర్, 6305747448 సెల్ నెంబర్ కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చు అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, 45 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి,ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుల సహకారంతో ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తున్నామని, గత వైసిపి పాలకులు ఇండోర్ స్టేడియంను ఎటువంటి సదుపాయాలు లేకుండా నిర్మించారని, ప్రజా వేదికను జగన్మోహన్ రెడ్డి కూల్చివేసినట్లు,ఇండోర్ స్టేడియం ను కూల్చివేయకుండా మా నాయకులు క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఇండోర్ స్టేడియంను ప్రారంభించి, క్రీడా శాఖ ద్వారా పోటీలు నిర్వహించడం కూడా జరుగుతోందని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు విమర్శలు మానుకుని, అభివృద్ధికి సహకరించాలని ఫణి కుమార్ కోరారు.

## వీర్నాల ఫౌండేషన్ ఒలింపియాడ్‌లో ఎఎన్ఎమ్ & వివిఆర్ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ




**గుడ్లవల్లేరు జనవరి 11 మేజర్ న్యూస్:** మచిలీపట్నం వీర్నాల ఫౌండేషన్ జనవరి 9, 10వ తేదీలలో నోబుల్ కాలేజీలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్, సైన్స్ ఒలింపియాడ్, జనరల్ క్విజ్ పోటీలలో గుడ్లవల్లేరు ఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇం.మీ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. జనరల్ క్విజ్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతిగా 10వ తరగతికి చెందిన జి.హేమంత్ లక్ష్మణ్ సాయి, కే విశ్వాస్, 9వ తరగతి విద్యార్థిని బి. వైష్ణవి లక్ష్మి ల టీమ్ రూ.10,000 పొందినది., ద్వితీయ బహుమతిగా పి.మహిధర్,జి.ప్రశాంత్, ఎ.ప్రణవ్ రూ.5,000లు సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ చైర్పర్సన్ కొనకళ్ళ నారాయణరావు, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బహుమతి ప్రధానం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతిగా జి.యశస్వి 8 వ తరగతి, ఎం సత్యనారాయణ 7 వ తరగతి, ఎ.సిద్దేశ్ 6 వ తరగతి ల టీమ్ రూ.5,000లు పొందినది. అలాగే సైన్స్ ఒలింపియాడ్‌లో తృతీయ బహుమతిని జి. ప్రశాంత్ రూ.2,500 సాధించారు. ఈ విజయాలకు శిక్షణ అందించిన ఉపాధ్యాయులు శివకామేశ్వరరావు, ఎన్ విజయబాబు, షేక్ జరీనా, సిహెచ్ లలిత, సైన్స్ టీచర్స్ జ్యోతి, పి ఫిబే, జే నాగార్జునరావు, సోషల్ టీచర్స్ షేక్ అజ్మతుల్లా, పి సువర్ణా నీ, కె.సురేష్ కుమార్ లను, విజేతలైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, కార్యదర్శి వి సత్యనారాయణ రావు, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, డైరెక్టర్ ఎన్. శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపల్ వి.ఏ. కుంజుమన్ వైస్ ప్రిన్సిపల్ జి.ఎం. సత్యబాబు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్సైలు సూర్య శ్రీనివాస్, సాయి మణికంఠ





**పెనుగంచిప్రోలు, జనవరి 11, మేజర్ న్యూస్ :** మానవత్వం మంటగలిపే ఈ రోజుల్లో విధి నిర్వహణలో ఇన్స్పెక్టర్ ఉద్యోగం చేస్తూ సంఘటన జరిగిన విషయం తెలిసిన వెను వెంటనే చిల్లకల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సై సూర్య శ్రీనివాస్, ఎస్ఐ 2 సాయి మణికంఠ హుటాహుటిన ప్రమాద ఘటన చోటుచేసుకున్న ప్రాంతానికి చేరి సహకారం అందించారు. పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామం శివారు చెరువు వద్ద జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి నీటిలో పడిపోయినటువంటి కుటుంబ సభ్యులను బయటకు తీసి ఓ వ్యక్తి ప్రాణాపాయంగా ఉండటం వ్యక్తి ఇబ్బంది పడటం చేత ఇద్దరు ఆ వ్యక్తులకు సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడి మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమీప ప్రజలందరూ కూడా నిజంగా ఖాకీ అంటే కర్కశం కాదని అవసరమైతే అభిమానం, సహాయం సహకరించడం అని రుజువు చేశారు ఎస్సైలు. ఖాకీలో కూడా అంటే కల్మషం లేని కొందరు అధికారులు ఉంటారనేది ఇప్పుడు ఆ ఎస్సైలు సూర్య శ్రీనివాస్, ఎస్ఐ సాయి మణికంఠ లను చూసి తెలుసుకున్నామని వారిని ప్రజలు అభినందించారు. వీరి తోపాటు హోంగార్డు అప్పారావు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999